ఆంధ్రపత్రిక ✱ సారస్వతానుబంధం

1952 సం॥ అక్టోబరునెల 19-వ తేదీ, ఆదివారము

కొత్తకాత

శ్రీ పైడిమర్రి వెంకటసుబ్బారావు

(నాటిక)

౧-రంగము

(శ్యాంలాల్ సేటు యిల్లు శ్యాంలాలుసేటు అతని మునీం పాపయ్య ప్రవేశం)

శ్యాంలాల్:-హరేరాం, హరేరాం! అరె, మునీంజీ!

పాపయ్య:-జీ,

శ్యాం:-మనకు రావలసిన బాకీలు వసూలైనాయా?

పాపయ్య:-అరె, చేస్తున్నాం. కాని ఒకపద్దు

శ్యాం:-ఒక పద్దూ? ఏంజీ? ఎవరిది?...

పాపయ్య:-ప్రతాపం గారి పద్దు సేటుజీ!.

శ్యాం:-అయితేయేం?.

పాపయ్య:-పాపం! అతను చనిపోయాడు. దిక్కులూలిన ఆడమనిషి.

శ్యాం:-అయితే నన్నేం చెయ్యమంటావు? అరరే! దీపాలి (దీపావళి) వొత్తిమీదికివచ్చింది. ఇంకా పద్దు వసూల్ కాలేదు. హరేరాం! హరేరాం!

పాపయ్య:-కాదండీ! ఈఒక పద్దే కండీ సేటుజీ!.

శ్యాం:-అయితే కాదండి గీదండీ! మాకు తెలియదు. అదీ వసూల్ కావలసినపద్దే. దీపాలీ ధనపూజకి అన్నీ పద్దులు వసూలు అయ్యితీరాలి. (శాంతముగా) మునీంజీ! ఇంతమాత్రం తెలియకుంటే యెట్లా?.

పాపయ్య:-ఒకక్కు దుఃఖంలో ఉన్నప్పుడు మనవ అమాత్రం పొరపాటు 'భూతి చూపించవచ్చటండీ!.

శ్యాం:-నీకు డబ్బుదగ్గిర ఇన్నిఆలోచనలు లేకపోతే మనందివాల్గారి తీయవలసిందే భాయీ! అరే దీపాలీ దగ్గరకివచ్చింది. అబ్బ! అబ్బ! ఎట్లా చేతుంరా భగవాన్!

పాపయ్య:-సేటుజీ! గాబరాపడకండి! ఆ ఒకపద్దే! వెయ్యిరూపాయలు. రెండు మూడు నెల్లలోపల అదుంపుజూం!.

శ్యాం:-అమ్మో! బాబో! రెండు మూడునెలే!

మునీంజీ! కాదు. ఇంట్లో సంపాయించే యజమాని పోయినాకంటే తక్షణం డబ్బు యెట్లానో అట్లా వసూల్ చేసుకోవాలి. ఆలస్యం చేశామా అసలు యెట్లానోఅట్లా ముడిపెట్టుకుంటాం కాని పద్దే మాత్రం పూరా మునిగిపోతుంది.

పాపయ్య:-....

శ్యాం:-మునీంజీ! మనం బ్రతికేది పక్షీమీదకదూ! అది పోగొట్టుకుంటే యెట్లాగుంటీ?

పాపయ్య:-నిజం. మరయితే ఎట్లా చేతాం సేటుజీ! మేము పోయి అడిగితే ప్రతాపంగారిభార్య మున్నుల అడిగిందండీ! మీకు మూడంటి అడరోడు లేదా! యీలాటి యిబ్బందిలో ఉన్నప్పుడు నీకు అడుకటానికి జోరెట్లా అడిందని. దానితో మూసోళ్లు కట్టుబడ్డాయి.

శ్యాం: బాగ్లకు ఆస్తి లేకుండున్నది! మునీంజీ!

పాపయ్య: ఒక యిల్లు ఉన్నది. అయిదువేలు చెయ్యవచ్చు.

శ్యాం: ఎస్! వాళ్ళ పద్దే అసలు కలిసి యెంత అవుతుంది?

పా: అసలు చెయ్యి...పద్దే దానికి తిరుగుపద్దే కలిపితే పదిహేనువందలు.

శ్యాం: పట్టంగా రెండువేలు చేసి మన ఖాతాల్లో పరిదిద్దు.

పా: ఎంత అన్యాయం? సేటుజీ!

శ్యాం: అన్యాయంఏంఅన్యాయం? తెలియదూ! పంతు అంటే అదే, నువ్వు యిప్పవన్నదే? వారేవ! మీవాళ్ళలకు దీపావళి పండుగ ఎట్లా చేసేది తెలియదు-ఏమి తెలివినీ కేయ్యాలు పండుకు తింటేనే పండుగ అనుకుంటారు మాకు యెన్ని పండుగలు, యెన్ని మిఠాయీలు చేయాలి? యెన్ని దీపాలు వరిగించాలె, మా బొంబాయి, గుజరాతు అట్లా పట్టుకొని మా దేశంలో చూడాలి దీపావళీనాడు రాత్రి అన్నీ దీపాలే, అంతా వెలుతురే, కలియుగ వైకుంఠం.

కిష్టయ్య: ఇవి మా పద్ధతులు. అవి మీ పద్ధతులు.

శ్యాం: కాదు కిష్టయ్యా! నువ్వే చెప్పరాదూ? మా తరిభా, మీ తరిభా పండుగలు చూస్తున్నావుగదా! ఏది బాగున్నదంటావు?

కిష్టయ్య: ఎక్కడికిరెండి, విత్తం కొద్ది వైభవం.

శ్యాం: మీ దేశంలో చింతపండు పులుసు, మిరపకాయలు, యిలి తప్పితే యేమున్నది?

కిష్టయ్య: అవి మీకు దొరికితేనే కావు. వాటి రుచిచూచి మీరు వాటికి అలవాటు పడ్డారు వదలకుండా.

శ్యాం: ఊఁ, సరే, మేము వెళ్లి వస్తామూ! నీ పని చూచుకో!

(కిష్టయ్య నిష్క్రమిస్తాడు)

శ్యాం: మునీంజీ! ఖాతాపుస్తకాలు సరిచేసి తీసుకున్నావా?

పా: ఆ పద్దులదానూ? సేటుజీ!

శ్యాం: ఊఁ హరేరాం, హరేరాం (వేస్తాడు) చలోమునీంజీ! పోదాం.

పా. షుదండి.

(ఖాతా పుస్తకాలతో పాపయ్య ముందు శ్యాంలాల్ సేటు వెనుక వడుస్తూ నిష్క్రమిస్తారు)

2 రంగము

(ప్రతాపం యిల్లు సువర్ణమ్మ ప్రతాపం భార్య ప్రవేశం)

(శ్యాంలాలుసేటు, అతని సుమాస్తా పాపయ్య డంకలో ఖాతా పుస్తకాలతో ప్రవేశం)

శ్యాం:-(దూరంగా వేసి పున్న చాపమీద కూర్చొని) హరేరాం! హరేరాం! పాపం! అమ్మా! ప్రతాపంగారు పోయారా! చాలా మంచివాడు! అఖరుకు అంతా పోవలసిన పాండ్లమే! దిగులపడకండి. దిగులు పడ్డప్పుడు దిగులు పడబోతే, పంపారము ప్రపంచం పనులజరిపే అప్పుడు ప్రపంచకం పనులు పడుపాలి.

సు:-దిక్కులేని జాన్నైనాను సేటుగారూ! (ఏడుస్తుంది).

శ్యాం:-ఆఁహే! అట్లా దిగులు పడుతావు లిక్కడ్లల్లో. నీకూ మాకూ అందరికీ తప్పుతే దిక్కు. దిగులు పడకండి! అన్నీ పరిగ్గానే జరుగుతాయి. ఆఁ... కాని మాదీవాలీ లెక్కలు దగ్గరకు వస్తున్నై. పాపం! ప్రతాపంగారుంటే డబ్బు యిచ్చేవారేకా! లేకపోయింది. మీరు ఆడకూతురు, పేరేపోట అప్పు లేవడం యివ్వడం మీచేత అయ్యే పని కాదు. మామట్టుకు ఎట్లనో లెక్క సరిపుచ్చుతుంటాము....మీ యిల్లు... ఉండగా.

సు:-ఏమండీ! సేటుగారూ! అన్నీ తెలిసినవారు! ఆయనగారు చచ్చి పదినోజులూ కాలేదు. ఇల్లు అప్పు కింద కట్టమంటారూ? మీకునో రెట్లా ఆడిందండీ!

శ్యాం:-హరేరాం! ఎంతమాట! ఎంతమాట! అట్లా కాదమ్మా తిక్కతల్లీ! ఇవ్వాళే కట్టమంటున్నానా? పెట్టు పదీవాలీలోగా అని అడుతున్నా!

సు:-మీకు అప్పు వెయ్యి రూపాయలు. వాటికి వాలుగు వేల యిలు కడుతానూ! ఎట్లు అడుగుతున్నారండీ!

శ్యాం:-(నవ్వి) అమ్మా మీరు అనుకుంటారు వాలుగువేలని. ఏదీ మీరు అమ్మండి! ఎనిమిది వందల రూపాయలకు ఒక గవ్వైనా పెడ్తారేమో? తెలుస్తుంది.

సు:-కూళ్ళుగాళ్ళ వికరం పెట్టుబడే మూడు వేలు లెక్కలు అన్నీ వున్నాయి, మీరు కాకుంటే కాసేవాడుంటే అమ్మడబ్బు యిచ్చేస్తా. మీగడబ్బు కోసేవాళ్ళే గాని యీ సంగతింతా మీ కెందుకు?

శ్యాం:-అయితే ఏదో ఆడకూతురువు. ఈ వ్యవహారాలు మీకు తెలియవు గనుక నేను పరిపుచ్చుదామని చూస్తున్నా? ఇక మీయిష్టం. సరేకాని ...ఒకరి కెందుకు యిస్తావు?

ప్రతాపంగారు అంచివారు. మా పాతి ఖాతాదారు. వారి ఆడవారు మీరుతింటే మాకు యిష్టమే...రెండు వేలకు యిచ్చెయ్యండి.

సుబర్నమ్మ:- మీకార్యం ఎందుకు? నేను వాటింటాలుపడుతాను. దీపావళి లోగానే మీ ఋణమిచ్చుకు రాల్నవు తాలెండి. యిప్పుడు నన్ను బాధించకండి.

పాపయ్య:- అవునండి సేటుగారు వద్దుదాం

శ్యాం:- యేం ఔను! ... నీ కంతా తెలుసు?...అయితే పోదాం పదా! హరేరాం! హరేరాం! హరేరాం! వెళ్లగా లేస్తాడు.

(పాపయ్య, శ్యాంలాల్ నిష్క్రమిస్తారు) (తెరపడుతుంది).

3 రంగము

(బజారు-మహేశ్వరం-శోభనాద్రి ప్రవేశం).

మహేశ్వరం:- విన్నావా శోభనాద్రీ! ప్రతాపంగారి యిల్లు అమ్ముతున్నారంటున్నారు. ఎంతకు తీసుకోవచ్చునంటావు?

శోభ:- యిది మంచి లాభపాటి బేరం. అయిదువేలయినా చేస్తుంది ఈ రోజుల్లో. కాని ప్రతాపం చచ్చిపోయాడు. అప్పులవాళ్ళు తిరుగుతున్నారు. ధర ఎవరూ పెంచడియులేదు. పదిహేనువందలకు, మరీ యెక్కువ అంటే రెండు వేలకు అడుగుతున్నారు, అంతా. ఇందులో లోందరపడ్డాడు.

మహే:- సరే! మనకేం పోయింది. వాటుగు రోజులు ఆగితే మనమే సరసమైన ధరకు తీసుకోవచ్చునంటావు.

శో:- ఆ, కనిపెట్టి ధర నిర్ణయానికి వచ్చినాక తీసుకోవచ్చు. పదండి అంగడిలో పానూసులు త్వరగా తీసుకొని పోవాలి.

మహేశ్వరం:- సరే మంచిది పదండి ఈసారి దీపావళి. (నిష్క్రమిస్తారు).

(రత్నయ్య-మల్లయ్య ప్రవేశం.)

రత్న:- ఈసారి దీపావళి. నివాళీలు తీసుకొని తలపోసుకోవడమే తడవు.

అత్తగోడండ్లలో ధుమధుమలు రేగినై. చీరెల విషయంలో యెక్కడిడబ్బు చాలదు. ఈ గొడవల్లో పండుగ పంతీ మనేలేదు....

మల్లయ్య:- యే యింట్లో యింతే. పండుగవస్తే డబ్బులో నేపని. టపాసాలుకు, పిండివంటలకు, కొత్తబట్టలకు, వారాల్లకు, నివ్వాళీలు పటుకొచ్చిన వాళ్లకు, లేదనకుండా ఖర్చుపెట్టాలి. ఉన్నవాళ్ళకు పండుగ ఆనందం, లేని వాళ్లకేముంది ఎప్పుడూ ఒకటేతీరు.

రత్న:- సరేకాని, సేటు శ్యాంలాల్, అదృష్టవంతుడు. ఉన్నచోటికే చేరుతుంది ధనం కూడా.

మల్లయ్య:- ఏట్లు? డబ్బు వసూల్ చేయడంలో, కాసులూ కాసులు పుట్టించడంలో ఘనులు. జాక్రకున్న నేర్పు ఎవరికున్నది! ఈసారి దీపావళికదూ! మొన్నటికే సేటు ప్రతాపంగారి యిల్లు పుచ్చుకున్నాడు.

రత్న:-దీపావళి పేరుతో ఒకయెత్తు వేశాడు సేటు.

మల్ల:-నిజం.

రత్న:-మనం ముఖం చూస్తూ నే ఉండిపోయాం. రెండువేల అయిదు వందలకు అయిదువేలిచ్చిఅప్పజెప్పినా లేమంటా? మనంమూడు వేలక్కైనా కొనాలిసింది.

మల్ల:-నేను చెప్పలేదా? మొదటనే?.

రత్న:- మనశేం! గాభరూ!పడ్డమా! కాని పాపము దిక్కుమాలిన సువర్ణమ్మ చెడిపోయింది గా!.

మల్ల:-నిజమే? మనం అన్నీ తెలిసి గూడా అంతులేని ఖర్చులిచ్చి అవ్యాయానికి దారిచూపించాం. మన ఉదాసీనతవల్ల తోడి పోదరినోదరులు నష్టపోవడం, బాగా డబ్బున్న వారి లాభిపడడం జరుగుతూ ఉంది.

రత్న:-కాదామరికో! మనకు యిట్టే తీసుకోవాలని ఉన్నదికదా! ఇంకా కరు అమ్ముతే చచ్చినట్లుఅయిదు వేలో ఆరు వేలో పెట్టికొనం?.

మల్ల:-ఇంతే మాత్రం నిశ్చయం లేదాయెనుసకు. పోనీ, యేంచేస్తాం?.

రత్న:-యిప్పుడేం చేస్తాం. అయింది జేసా అయింది.

మల్ల:-ముందయినా ఇట్లా కాకుండా మనల్లో...

రత్న:-మనల్లో జ్ఞానము కలుగుతుందా? నైతికబలం వశించింది. దక్షతుంతా యింతే ఇదివరుచేస్తే అవుతుంది?.

4 రంగము

(దీపావళిరాత్రి సువర్ణమ్మ ఒకఆడపిల్ల ఒక మగపిల్లవాడితో ఊరుబయట సంభాషణలో).

సు-ఇదివరు చేస్తే అవుతుంది? అంతా దైవమే చేస్తాడు బాటపట్టుదిలకోసం.. పోయిన వాళ్ళ మర్యాదకోసం డబ్బుమొఖం చూడకుండా యిల్లు తీసేశాను. ధర్మయుద్ధం దేవుడే చూడాలి.

(దూరంలో యిండ్లమీద బజారులలో అంతా దీపాలు వెలుగుతుంటాయి. తారాచువ్వలు, చిచ్చుబుడ్లు, పీనుటపాకాయలు, కాకరపూవత్తులు, చిచింద్రీలు, తోటాలు, ఝిల్లీలు కాలుస్తుంటారు) ఆవలిగ దీపాలు అన్నీ జనులలోఉండే ఆనందాన్ని తెలుపుతున్నాయేమో? పట్టణమంతా ఆనందమయం ఆనందంలేనివాళ్లోంట్లు కూడా పట్నంలో ఉంటారా? ఈ వేలి గదీపాలు మాపోంట్ల యిండ్లల్లో ఆరినదీపాలు. ఎన్ని చిన్న దీపాలు ఆరితే ఒక పెద్దదీపం వెలుగుతుంది? ఎన్నిగుడిసెలు కూలితే ఒక మేడ నిలుస్తుంది.. (పిల్లలు నిద్రపోతూఉంటారు ముందుకు చూస్తుంది. పెద్దహాగ... మంటలు.. జనులసందడి. సుర్రదుకు పడుతుంది) ఆఁ ఈవలు నేమిటి?.

(బజారులో ఒక ముదుసలి మనిషి రాజమ్మ ఏడుస్తుంటుంది. ప్రక్కన

(8-వ పేజీ చూడుడు)

భారతీయ గానపరివర్తన

హిందూస్థానీ కర్నాటక సంప్రదాయాల సమ్మేళన

శ్రీ యం. ఆర్. శాస్త్రి

క్రీస్తుపూర్వం 4500 సంవత్సరముల నాటికి హిందూదేశములో గానకళ ఉత్తుంగ శిఖర మధిష్ఠించినట్లు గా శాస్త్రపరిశోధకుడు డా. హెరాస్ మొహంజదరో హరప్పశిథిలాలను పరీక్షించి పాశ్చాత్య వీణను బోలిన వీణ సింధుప్రాంతంలో వుండెనని ధృవపడుతున్నాడు. ఋగ్వేదకాలంనాడు భారతదేశ మతివాగరికతతో తులతూగుచుండేది. ఆనాడు వేదం ఖరహర ప్రియ రాగంలో పాడబడేది.

జనభాషయైన సంస్కృతంలో వేదమంత్రాలు ప్రబంధ గీతాదులు రచియింపబడి మార్గసంగీతాని కనుర్భవబడ్డాయి. ప్రప్రథమములో ఉదాత్త, అనుదాత్త, స్వరితాదులలో పాడుబీణ, వేణు తంబురా, మృదంగ తాళాదుల సహాయంచే ఋత్విక్కులు వెంత్రీ పురుషులు కలిసి గానం చేసేవారు. రామాయణ మనిచ ప్రస్వరాదులలో పలుయించి మార్గసంగీతం అభివృద్ధి చేశారు. ప్రస్తుతం అమలులోనున్న గానం అంతా పాడు వేద జన్యమైన కేరియే సే. భిన్న భిన్న రాష్ట్రాలలోనున్న గానం-బంగాలీశైలి, పంజాబిశైలి, మహారాష్ట్రశైలి అని ఉత్తర హిందూస్థానంలో వ్యవహరించే బడుతుంది కాని కర్నాటక దేశంలో మున్న కర్నాటక గానంమాత్రం చెక్కుచెదర లేదు. ఈ కర్నాటక గానంలోనే భారతీయ గానకుదుత్తి ద్యోతక మగుచున్నదనుట నిర్వివాదాంశం.

ఆర్యులు సంప్రదాయకులైన ఆంధ్రులు అనాదిగుండియు సుప్రసిద్ధ కళాపోషకులు. అందులో కుమారిలభట్టు ప్రథమ సంగీతాచార్యుడు. ఇతడు పొమగానమును ప్రశస్తముగ పాడెడివాడట. నేటికిని గోదావరిజిల్లాలో నున్న ఆంధ్రులు పొమగానం చేయుటలో ప్రఖ్యాతి గాంచినారు.

క్రీ. పూర్వం 836 సం॥ములో అశోకుడాండర్ కాలములో అనేక హిందూ గాయకులు పాశ్చాత్య దేశాలకు వలసపోయి అద్భుతమన్న అరబీ, తుర్కీ, పారసీగాన ఘనులను తమ గానంలో మిశ్రమంచేసి ఇండియాకు తిరిగివచ్చి పెదియవకళాశాలలో ప్రచారంచేశారు.

పదకొండవ శతాబ్దంలో మహమ్మద్ గౌండిరీకులు-సూఫీ గాయకులు తమ సంప్రదాయ గానాన్ని హిందూగానములో కలిపి పాడుచూ వుండేవారు. వీరూ దక్షిణాదికి వచ్చుచూ పోవుచుండడంచేత మనసంగీతంలో హిందూస్థానీ ఛాయలు సంక్రమించాయి.

క్రీ. శ. 645 పల్లవరాజైన మహేంద్రవర్మ పురుగొల్లకొటలోని శిఖనాథస్వామి దేవాలయముపైని రుద్రాచార్యునిచే ఔత్తరేయరాగాలని చెక్కించాడు.

క్రీ. శ. 712 లో మహమ్మద్ గజనీ వారుసూఫీ గాయకులను పోషించాడు. హిందీయిలో స్థిరపడి నేర్పర్చుకొని తమగానం ప్రచారం చేశారు.

పదకొండవ శతాబ్దివరకు ప్రబంధగానం అమలులోనుండెను. ధృవపర్వ డానికి ప్రథమ ఔత్తరాహికకవి భక్తజయదేవునిఅష్టపదులే సాక్షి. వీనిలో, ధృవపద సంగీతంలోనున్న-ధృవం-అనగా స్థాయి-అంతరం-సంచారి, ఆభోగ్ అను శాఖలు అంశాలను అమర్చారు. మరియు అష్టపదులలోనున్న గుర్జరి, కాంకలి, గుణకలి-కుండక్రియ దేశాఖ్-దేశాక్షి, ధనాశరి మున్నగు ప్రాచీనరాగాలను పాడారు. కాని నేడు మనరాగాలను పాడుచుండడం అనునిత్యము వానిని తిమ యిష్టంకచ్చిన రాగాలలో అనగా-కర్నాటక-హిందూస్థానీ-మిశ్రరాగ (నాటకరాగం) పద్ధతులలో పాడుచుండడం అందరికీ విదితమే.

1310-36: ఫిరోజషా కాలంలో-కాశ్మీరదేశస్థుడు-తనగిరి రాజదర్బార్ గాయకుడునైన కార్ బ్రదేవుడు సంగీతరత్నాకర (గ్రంథకర్త) - దానిలో పారదుపిచే వర్గీకరణం చేయబడిన స్త్రీ పురుష, నపుంసక రాగాలకు మారుగా 'రాగరాగిణీ' సిద్ధాంతం అమలులో పెట్టాడు. దానిలో దేవరవర్ణని,ఆంధ్ర, ద్రవిడ మున్నగు ప్రాంతీయరాగాలు కూడా చేర్కొన్నాడు. ఈ గ్రంథం-భారతీయు లందరికీ కరపుడు ప్రమాణ గ్రంథంగానున్నా, నేడు మాత్రం దానిలోని రాగాలే ప్రచారంలో లేవు.

1162 1899: లోదదళవి- వ్రాసిన రాగతరంగిణి ఔత్తరేయ గానానికి మూలగ్రంథం. ఇతడు కాఫీ (ఖరహరప్రియ) మేళాన్ని నుపరించి 12హిందూస్థానీ మేళాలను నిర్ణయించి దానికి రాగలక్షణాలు వ్రాశాడు. ఇతని కాలం నేటికిని వివాదగ్రస్తమే.

1295-1316: లో అలావుద్దీన్ ఖిల్జీ ఆస్థానంలోనున్న అమీరుఖుస్రూగొప్ప పండితుడు, గాయకుడు -హిందూస్థానీ గాన ప్రథమాచార్యుడు.

1380-80: హరిహరబుక్కరాయలు ఆస్థానమంత్రి, కవి, మాధవాచార్య విద్యారణ్యుల వారాంధ్రులే. ఇతడు గొప్ప సంగీతశాస్త్రజ్ఞుడు, వాదోపాధ్యాయుడు. ఇతను ప్రథమంలో మేళ పద్ధతిని ఏర్పాటుగావించెనట. ఇతని పద్ధతియే హిందూస్థానీ, కర్నాటక పద్ధతులని రెండలో పేర్కొన్నాడట. ఇతడు ఫలవర్షిణి, అనురాగాన్ని పాడి ఎండిన మాడును చిగురింపజేసి, పువ్వులు, ఆకులు, పండ్లు కలుగజేసెనని. నాగరాజశర్మగారు వ్రాసిరి.

14 వ శతాబ్దంలో హరపాలదేవుడు తన సంగీతచ్రగంథంలో కర్నాటక సంగీతం అను నామకరణం' ప్రథమముగ జేసెనని శ్రీ పి. సాంబమూర్తిగారు వ్రాశారు.

1874 సం॥రం మహమ్మద్ బిన్ తుగ్లక్ దౌలతాబాద్‌లో కలయ్యకోట భవనాన్ని నిర్మించి, దానిలో హిందూ మహమ్మదీయ గాయకులను సమావేశపరిచి కచేరీలు చేయించే వాడట.

1394: ఇతనివరకే కాశ్మీర్ రాజైన జైనుల్ అబ్దీన్ వివిధ వర్గాల గాయకులను ఆహ్వానించి వారి చే గానం చేయించి ప్రోత్సహించేవాడట.

1542-1605: మధ్యయుగంలో షా-ఇస్-షా అక్బర్ చక్రవర్తి తన దర్బార్‌లో హిందూ - మహమ్మదీయ గాయకులను ఏర్పాటు గావించెను. తాను స్వయంగా వగరాపాదముతో ప్రవీణుడు. ఇతని ఆస్థానంలోని నవరత్నాలలోనివారే సంగీత సమ్రాట్ తాన్‌సేన్‌పాండే-ఉరఫ్ తాన్‌సేన్-ఇతను మహమ్మదీయ మతాన్ని స్వీకరించిన తర్వాత 'తాన్‌సేన్' అను బిరుదును పొందాడు. ఈ విధంగా నే ఔరంగజేబ్ పరిపాలనలో అనేక మంది హిందూ కళాపోషకులు, గాయకులు ఇస్లాంమతాన్ని స్వీకరించారు. అట్టి ప్రఖ్యాత కుటుంబాలకు చెందిన వారే ॥ శ్రీ॥ ఉస్తాద్ అల్లాదియాఖాన్ (బొంబాయి), ॥ శ్రీ॥ ఉస్తాద్ ఫయ్యాజ్ ఖాన్ (బరోడా), ॥ శ్రీ॥ విలాయత్ ఖాన్ (గ్వాలియర్) బడే గులామలీఖాన్ (పాటియాలా), ఉస్తాద్ అల్లావుద్దీన్ ఖాన్ సరోదియా (కలకత్తా). ప్రఖ్యాత భారత తంత్రి వాద్యకుడు మున్నగువారు నేకులున్నారు ఇందులో కొందరు తమ హిందూమత ధర్మాన్ని త్యజించలేదుకూడా.

కవిరత్న, తాన్‌సేన్‌కు హిందూ మహమ్మదీయ గురువులు-హరిదాస్ స్వామి-మహమ్మద్ గౌస్ లండుటచే యితనికి ఇరువర్గాలవారి సంప్రదాయిక సంగతులు అవగాహ్యమైనవి. ఖ్యాల్ పాటలు సంక్రమించాయి. కీరామహారాజా రామచంద్ర బఘేలా కొలువులో మండడం చేత హిందూ జీవుళ్ళపైని కీర్తనలను, అక్బర్ కొలువులో నుండడం చేత, కోమియా-తాన్‌సేన్-సూహా అక్బర్' అను అంకితంలో పరఅంకితంగానూ కీర్తనలు రచించారు. ఇతడు రబాబ్ అను వాద్యాన్ని కనిపెట్టాడు. దాని వలన నేడు అలీ అక్బర్ వాయించిన సరోద్. అక్బర్ దర్బారులో ప్రథమ మున దర్బారీ రాగం పాడడం చేత-దర్బారీ కానడి అనీ పేరువచ్చింది. ఇతడు స్వతంత్రంగా రచించిన రాగాలకు మియా అను పదాన్ని జోడించి మియాకీ తోడి, మియాకిమల్లార్, మియాకీ సారంగ అని వ్యవహరించారు. ఇతని వంశీకులు నేటికి గాంధార్, ఆల్వార్, బెరియా, ఉదయపూర్ సంస్థానాలలో సెనియాలని పంబోధింప బడుతున్నారు. ఇతని వంశజుడైన ॥ శ్రీ॥ వజీర్‌ఖాన్ (రాంపూర్) గయలో దీపకరాగాన్ని పాడి అగ్నిని రగుల్కొల్పి నిమ్మతుడైనాడు. ఇతడు వాయించగా మూలిపోయిన రబాలు అక్కడ వున్నవట. నేడు తాన్‌సేన్ గానపంప్రదాయిక వారిలు. ఉస్తాద్ ఛిబ్బర్ఖాన్ పీ. నాచార్య (కలకత్తా) 2 అల్లావుద్దీన్-లు.

1556-1609 బరహాన్‌పూర్-దండ వాయకుడైన బర్కత్‌ఖాన్ పుండరీక విఠలుని విలిపించి యావద్భారతీ కళానికి నిలుపబట్టాకసంగీతగ్రంథాన్ని వ్రాయవలసిందని పురమాయించారు. ఇతడు పణ్ణాగచంద్రోదయా, రాగమంజరిమున్న నవానినివ్రాసి వానిలో హిందూస్థానీ రాగాల నిర్వచనక్రమాన్ని, ఆరోహ అవరోహ పద్ధతులను యిచ్చాడు. ఇతడే జనక-జన్య రాగ పద్ధతి నేర్పర్చాడు. ఇతని గ్రంథాలు హిందూస్థానీవారికి ఆధారం. ఆంధ్ర పోమనాథుడు రాగతిపోధను వ్రాసి రాగరాగిణీ సిద్ధాంతాలు కొన్ని హిందూస్థానీ రాగాలకేర్పు యిచ్చారు. రామామాత్యుడు వ్రాసిన స్వరమేళకళానిధి - కర్నాటకులకు సిద్ధాంతి గ్రంథం.

1626 దామోదరం మిశ్రులు సంగీత దర్పణాన్ని వ్రాసి దానిలో రాగ రాగిణీ చిత్రపటవర్ణనను యిచ్చారు. దాని ప్రకారమే గాలోలు-రాచపుత్రులు అనేక రాగాల చిత్రాలు వ్రాయించి తిమ మహలులో అలంకరించారు. వానిలో కొన్నింటిని భారతి పత్రికలో ముద్రించారు.

1627-60 షాజహాన్ దర్బార్‌లో ముంగండ అగ్రహారనివాసి, వేగినాటి బ్రాహ్మణుడు అలంకారశాస్త్రజ్ఞుడు, రసగంగాధరకర్త అగు ఉపద్రష్ట జగన్నాథరాయలు బ్రజభాషలో ధృపద ధమార్లను రచించి, పాజహాన్‌కు అంకితమిచ్చి లాల్ఖాన్ (గుణసముద్ర) తో కూడి పమూనముగ స్వర్ణతులాభారంచే గౌరవింపబడ్డాడు. ఇతనిని జారాషాకూ చాలా ప్రేమించేవాడు. వీరుగాక, హృదయరాయణదేవు, అహోబిలుడు (సం. పారిజాత గ్రంథకర్త), భావభట్టు మున్నగు ఆంధ్రులు అనేక లక్షణ గ్రంథాలు రచించి హిందూస్థానీ గానానికి దోహదమిచ్చారు.

1719 సం॥రంలో మహమ్మద్ షా రంగీలే నేడుహిందూస్థానంలో ప్రచారంలో మున్న ఖ్యాతిగల గానపద్ధతిని ప్రోత్సహించి, మిశ్రాలు, పంకజులైన పదరంగ్ అదారంగ్ గాయకులని పద్ధతిని అవిష్కరించేశారు. ఇది కేవలం తురక సంప్రదాయం. వీరిలో హిందూస్థానీ గానానికి ప్రత్యేకత ఏర్పడింది. తొలుత గ్వాలియర్ (సంగీత విద్యాపీఠం) ధ్వపదీ గానాని కాటపట్టాయి. రాజా మానసింగ్ చే ప్రచారం చేయబడింది. తాన్ సేన్ అది తురక గాయకులకు నేర్పి ఖ్యాతులుగానానికి ప్రాముఖ్యత యిచ్చింది. ఆ కారణంచే అనేకులు ఉత్తమ మహారాష్ట్ర గాయకులు బాలకృష్ణబువా, పరెఖుబువా, శంకరపండిత్, బాబాదీక్షిత్‌లు తురకల తద్ద గానా న్నభ్యసించి, మహారాష్ట్ర దేశమంతటా ఆ బాణీని పరివ్యాప్తం చేశారు. దాని ప్రతిఫలంగా నేడు విష్ణుదిగంబర్, భాత్కండేగారలు, వారి శిష్యవర్గం ఈ బాణీని అవలంబించారు. దానిలో పూర్తిగా హిందూ సంప్రదాయం మారింది.

1779 ప్రతాపసింహ మహారాజు (జయపూర్) సంగీత పరిషత్తును ఆహ్వానించి పండితులచే 'సంగీతసారం' ను సంకలితం చేశాడు. పిళ్ళుట కృష్ణనందవ్యాస్, భాత్కండేగారలు సంగీత కల్పద్రుమం హిందూస్థానీ క్రమిక సంగీత పద్ధతి అను గ్రంథాలు వ్రాశారు.

1818-57 లో నవాబులైన అసఫుద్దౌలా వజీదల్లీషాలు ఢిల్లీనవాబు బుందర్ షాలు గొప్ప కళాప్రేమికులు. వీరి కాలంలో గొప్ప కళాకారులు, మార్దంగికులు, గాత్రజ్ఞులూ గిరి మహమ్మద్ రాజా సగ్గు తే ఆసఫీవారచించి రాగిణీ సిద్ధాంతాన్ని ఖండించి వేంకట మణియొక్క మేళపద్ధతిని ఖాయం చేశారు. వజీదలీషా గొప్ప వాగ్గేయకారుడు టుంరీ రచయిత. ఇతని ఆస్థానంలో మహారాజా కల్కాబిందాదీన్ పోదలు (కళాకళాకారులు) ఖుదిపుసింగ్' అను మార్దంగి కాచార్యుడు వుండిరి. వీరంతా అద్వితీయులు.

బ్రిటిష్‌యుగం-

గానకళా పతనదశ

హిందూ మహమ్మదీయుల ఐక్యతచే గానానికి కొత్తి సొగసువచ్చింది. తురక గాయకులు తమ విలికల రంజకార్థం నూతన రాగాలను సృష్టించారు. వీరు ప్రాక్టికల్ ఆర్ట్ కు అనుభవం చేత ప్రచారంచేసి శాస్త్రీయ లక్షణం చేశారు. హిందువులు మాత్రం శాస్త్రజ్ఞులగుటచే థియేరాటికల్ ఆర్ట్ ను పోషించారు. తురకలచే సంక్రమించిన మిశ్రమ భాగంచే నేటికిని హిందూస్థానీ గానమశాస్త్రీయమని అపవాదు పాలు బరుసుచున్నది. దానిని తొలగించుటకు భాత్కండే తీవ్రపరిశ్రమచేసి 'లక్ష్యసంగీతం' వ్రాసినాడు.

కళలకు రాజాశ్రయం తొలగి-ప్రజాశ్రయం, ప్రజాపోషణ కలుగుటచే- ప్రజాభిరుచి ననుసరించి గానం చాలా పరివర్తనము పొందినది. ఈ పరివర్తనకు ముఖ్యకారకుడు కంగకవి. డా. టాగూర్ ఈ రవీంద్ర సంగీతాన్ననుసరించి, నేడు టాకీలలో పాశ్చాత్య 'జాజ్' సంగీత ఘనతులను ప్రవేశపెట్టి హిందూ పాశ్చాత్య వాద్యవాద్యసమ్మేళనచే నవరీతి పవిత్ర హిందూ సాంప్రదాయాన్ని కలుషితుల జేశారు. కొందరా పరివర్తనను మంచిదని, మరికొందరు చెడ్డదని భావిస్తున్నారు. ఏ కెట్లు న్నా పద్ధతి ధర్మాలతోబాటు లలితకళలకు పాపిశ్యారికి కొత్తిమూలం మాత్రం వచ్చింది. ఈ పరివర్తనయొక్క.

మంచి చెడ్డలు ప్రజలకు వదిలివేస్తున్నాము.

హిందూ సంప్రదాయాల సంగీత పద్ధతి- (1) ధ్రువపద్ (2) ధమార్ (3) హోరీ (4) ఠిక్రీ (5) గీతాలు (6) భజనాలు.

తురుమ్క సంగీతపద్ధతి- 1 ఖ్యాల్ 6 టుంరా 3 టప్పా 4 గజలు 5 కజరీ

2 మర్సియాలు.

ఇక దక్షిణ హిందూస్థానం 18 వ శతాబ్దిలో మహారాష్ట్రుల పాలనక్రిందకు వచ్చినపుడు శరభోజీ, తులాజీ మహారాజా భోసలేల దర్బారునకు మహారాష్ట్రాంధ్రుండి రామచంద్ర మువ్వగు హరిదాసులువచ్చి తంజావూరును నివాసంగా చేసుకున్నారు. ఈ ప్రభువులు కేవలం, సంగీత సాహిత్య పోషకులగుటచే అనేక కవులను గాయకులను పోషించారు. హరికథకు ప్రదర్శన క్రమం మహారాష్ట్రులవద్దనే. తంజావూరు కృష్ణ భాగవతార్, పంచాపకేశ భాగవతార్ మున్నగు వారు అర్థయించి ఆ పరిపాటినిలమలలో పెట్టారు. యక్షగానాలు, బుర్రకథలు (పోమదాలు) కూడా మహారాష్ట్రుల ప్రచారఫలితమే. మహారాష్ట్రి రాగాలైన అసావేరి, పీలు భీంపలాస్, బంగుఘాటి, అమీర్ కల్యాణ్ ఇత్యాదులు కీర్తనలకు తగిల్చారు.

(8-వ పేజీ చూడుడు)



గుడ్డలు అన్నీ

..... 501 బార్ సబ్బుయొక్క యీ చిన

డాల్‌సిన్



డాల్‌సిన్ లిమిటెడ్
(కనడాలో స్థాపింపబడినది)
(మెంబర్లబొర్యత పరిమితమైనది.)

మనోహ్లాదమైన చల్లదనం హాయికలిగించును

బెంగాల్ కెమికల్ వారి
గోల్డెన్ అమ్లా
తలనూనె

అని వాఖ్యాత. మవానవ పాటలేనిది. తీవ్రంముగా శిరోజములను పెంచు ఉకు వ్రశ్న స్తమైనది.

నేటి మంది వాడటం మొదలు పెట్టండి, పెద్ద సాధువులమీటి లోను దొరకును.

బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి - కాన్పూర్
ఏజంట్లు:
ఎస్. జేకాయ్‌గాండర్ & కంపెనీ,
41, బందరువీధి, మద్రాసు.



మలేరియా

మానవజాతి ఎదిరించలేని ఏ యితర జబ్బు కన్నా మలేరియా ఎక్కువమంది మనుష్యులను బాధపెడుతున్నది.

ఈ వంపుజ్వరం కనీసం 30 కోట్ల ప్రజలకు మలేరియాతో బాధపడుతారు. వీరిలో కనీసం 30 లక్షలమంది మరణిస్తారు.

క్వినా!

గత 130 సంవత్సరాల మలేరియా చికిత్సకు క్వినా ముఖ్యాధారంగా ఉంది. రోజుకు 1 నుండి 1.3 గ్రాముల (15 నుండి 20 గ్రెనులు) క్వినా కనీ మంది 7 రోజులవరకు వేసినట్లయితే అది మలేరియా ఒక శాతమైనా వదలం చేస్తుంది.

తిరిగి, తిరిగి వచ్చే మలేరియాను పూర్తిగా వదలం చేసేందుకు క్వినైన్ 14 రోజులు వేసినట్లయితే అత్యంగా నివారిస్తుంది ఇది క్వినైన్ సల్ఫేట్, సిట్రేట్ క్వినైన్ హైడ్రోక్లోరైడ్ మిశ్రమము. దీనిని వైద్యులు చెప్పినట్లుగా వేసికోవలెను.

దిగుమతిదారులు: మార్టిన్ & హారిస్ లిమిటెడ్
మంబరామచెట్టివీధి మద్రాసు.
E-1

32 సంవత్సరములు అనుభవము గల
రెడ్డి అండ్ కో. (రజిస్టర్డ్)
సర్వమేహ చర్మరోగనిపుణులు
కుష్ఠు, బొల్లి కీళ్ళరంటి చికిత్స
కులాగు తతిరము
రెడ్డి అండ్ కో. గోపాలపురం
(వయాకాకినాడ, తూ.గో. జిల్లా)

కొత్తకాత

(7 వ పేజీ తరువాయి)

కాలుతున్న యిల్లు, ఇద్దరు పురుషులు యిల్లు చల్లార్చడానికి (ప్రయత్నిస్తుంటారు).

ఒకడు: కమ్ములసుడిపెట అంటుకోవడమే తెడవురా? ఒక లింగీన చల్లారదు గాలికూడా దీనికితోడు తగిలింది. దీపావళి పండుగకు అపాయమైపోయింది.

రెండవవాడు: పాపమ్! ముసలిదానిసుడ్డలు, బియ్యపునూకలుఅంటుకున్నై అంతా పండుగమోజులో ఉన్నారు. నీళ్ళు అందటంలేదు. ఇల్లెట్లా చల్లారేది. ఇంకేం చేస్తామూ?

ఒకడు: ఇటుచూస్తే మనిషేలేడు.

రెండు: నేటుల,కొరలు ఎట్లాగు దబ్బున్నదని ఝిల్లీలు పడిత్తేసరా? చూచి బదులొద్దు? నోరులేని బీదసన్నాసుల కొంపలు కాలిపోతే వాళ్ళ దెంపోయింది?

ఒకడు: అదిగో! ఆ అందాల దీపాలతో విసోదంకోసం యిట్లా మన కొంపలు చూడకుండా తగులపెట్టి ఆనందిస్తున్నారు మహానుభావులంతా.

రెండు: మనిండ్లు తగలపెట్టడం వాళ్ళిళ్ళు బాగుచేసుకోవడం, ఇదే కలవారు చేస్తున్నపని. వీళ్ల అన్యాయం వీళ్లనే ముంచుతుంది.

ఒకడు: ఈవేళ టపాకాయలు కాల్చే విసోదాలలో రెండుమూడు పెద్ద యిండ్లుకూడా అంటుకున్నాయట. వాటిని కాపాడితే వాళ్లకేకాని, ఈలాటి సుడిపిలచూచేదెవరు?... (రాజమ్మతో) అవ్వా! ఈ పూట బుక్కెడు తిన్నావా?

రాజ: ఏం తినడం వాయనా! యీ మందులసోట్లో మన్ను పడా! కొంప కాలి కూలింది. గతిమాలినదాన్ని, ఏం చేతురా దేవుడా!...వాయవా! మీరు పోండి. నా అదృష్టానికి మీరేం చేస్తారు?

ఇద్దరం: పాపం! ఏంబువ్వతింటుందో?...మనమేం చేస్తాం?...మన అందరిస్థితినీ దేవుడేచూడాలి.

(ఇద్దరు నిష్క్రమిస్తారు.)

సువర్ణ: (రెండోవైపునుండి ప్రవేశించి, రాజమ్మపక్కన కూర్చుంది) అవ్వా! నీ వొక్కదానివే అభాగ్యురాలివని దిగులుపడకు. నీకు ఈమాత్రితోనైనా ఉన్నది కాలిపోయి ఇంయింట్లవ్వ మనుకోవటానికి. దిక్కులేక ఆకలితో పడుకున్నా నీకు పక్కపోరాటం లేదుగనుక నిశ్చింతగా పుపవాసము అయినా పడుకోగలవు. నేను నీకంటె పరమ దౌర్భాగ్యురాలిని. ఇది నా యిల్లు నా స్థలమని చెప్పుకోటానికి జిల్లెడు నేలలేదు. ఉపవాసం పడుకున్నా నిశ్చింతకు బిల్లేపుండా పిల్లలున్నారు. నీవు పిల్లలను కని పెట్టుకొని ఉండు, నేను కూలిచేసి తెచ్చి మిన్నూల కాపాడుతాను.

రాజ: ఎవరుతల్లీ! ఇంత పెనరుగా మాట్లాడుతున్నావు?

సువర్ణ: నీలాగా నేనూ యిల్లుకోల్పోయినదాన్నే. నీయిల్లు ధనమదంచేతి విలాసం కోసమని బూడిదచేశారు. నా యిల్లును అదే ధనమత్తులు ప్వార్థంకోసం లాగుకున్నారు. నిప్పొర్థి, నిప్పుకీ కుడైన అగ్నిదేవుడు కాబట్టి తనకు చెందిన పదార్థాన్నే గ్రహించాడు. ప్వార్థం పతిపాతంగల నరరాక్షసులు కాబట్టి సమూలంగా నాశనము చేశారు. పిల్లలు ఒక్కరికి ఉన్నారు. రా అవ్వా! పత్రింలోకి. (రాజమ్మ చేయిపట్టుకొని పత్రింలోకి వెళ్లుతుంది ఇద్దరు నిష్క్రమిస్తారు.)

5. రంగం

(ప్రతాపం ఇంట్లో క్యాములాలు సేటు, మునీం పాపయ్య ప్రవేశం)

క్యాం: మునీంజీ!

పా: జీ!

క్యాం: దీవాలీ బాగా జరిగినట్లేకదూ!

పా: అంతా బాగా జరిగింది సేటు జీ!

క్యాం. హరేరాం! హరేరాం! పెద్ద బరువు దింపి కింద పెట్టినట్లుంది మునీం జీ!

పా: ఔనండీ!

క్యాం? హరేరాం! హరేరాం! ఎంత బరువు? ఏంకథా? అప్పులన్నీ వసూల్ కావాలె. కొత్తఖాతాలు తియ్యారు చెయ్యాలె? ధనపూజ కావాలె. అప్పుడే ఖులాసా కావాలె.

పా: అవునండీ!

క్యాం: మునుపటికంటే బాగా జరిగిందంటావు కదూ!

పా: మునుపు అనోకరకంగాఉంది. ఇప్పుడిదో తిరహా!

క్యాం: ప్రతాపంగారు యిల్లు బాగానే కట్టారు. మనకు పస్తాలో నే పడ్డదిగదూ!

పా: మనకు యిల్లు పస్తాగ నేపడ్డది. పాపం సువర్ణమ్మ పిల్లలతో పత్రింలో పడిచస్తూఉంది.

క్యాం:- హరేరాం! హరేరాం! ఎందుకు అట్లా?

పా:- ఉన్నయిల్లు అప్పుకింద కట్టిందాయె. పైకి యిల్లులేదాయెను.

క్యాం:- పత్రింలో ఉన్నదికదూ! అదీ మాతాతగారు జమ్నాలాల్ సేటు కట్టించారు అయితే పరవాలేదు. మాకు చాలా సంతోషం పేరి మంది యిట్లో ఉన్నారనుకున్నా. ఎన్నార్లయినా ఉండొచ్చు.

పా:- పత్రింలో మేనేజరు చాలా రోజులైనాయని వెళ్లిపోటారటనిన్నే.

క్యా.- హరేరాం!

పా:- ఇప్పుడు ఈ ఊరువదలి పెట్టి ఎక్కడో వెళ్ళారు.

క్యాం:- హరేరాం! ఆ దేవుడి అజ్ఞ ఎట్లాఉంటే అట్లా జరుగుతుంది;

పా:- దేవుడి అజ్ఞకాదు. మీ అప్పు పత్రాల అజ్ఞ! మీగు యింకా కొన్నాళ్లయినా ఆగకుండా అప్పియ్యమని బలవంతం చేశారు.

క్యాం:- అప్పు తెలించాకకాని దానం యియ్యాలేదుకదూ? మునీంజీ! మనంమాత్రం యేం చేస్తాం? మజబూర్! దీవాలీ వచ్చింది.

పా:- దీవాలీ వచ్చిందట. దీవాలీ శేట్లకు, దివాలా గంజిలోకి. ఉప్పులేని వాళ్ళకు. శేటుజీ! మీరు యికైనా యింతి కఠినంగా ఒకరి కష్టసుఖాలు తెలుసుకోకుండా అప్పులు వసూల్ చేసే పద్ధతి సవరించుకోండి. పాపం దిక్కులేని ఆ ప్రతాపం భార్య పిల్లలను యిల్లులేని వాళ్లుగా చేశారు. ఇది చాలా అన్యాయం! అప్పు నిదానంగా చెల్లించుకునే పక్షంలో యిల్లు వాకలీ మీకు అప్పగించి ఎక్కడో పేదు తెలియని చోటికి ఎందుకు పోవలసి ఉంటుంది. ఈ అపకీర్తి అంతా మీకు చెందుతుంది.

క్యాం:- మనం తప్పు చేశామా మునీంజీ? మనకు అపకీర్తా?

పా:- ముమ్మాటికి తప్పే. మళ్ళీ పత్రం వ్యాయంగా వ్రాయించుకొని ఆమె యిల్లు ఆమెకు అప్పగించటం తరువాతి మెల్లగా అప్పు వసూలు చేసుకోవడం బాగుంటుంది సేటుజీ!

క్యాం:- హరేరాం! మునీంజీ! అంతా అయోమయంగా ఉంది.

పా:- మన చిన్నశేటు రాత్రి అగ్ని ప్రకోపంనుండి రక్షింపబడ్డ సంతోషంలో ఈ మాత్రం మేలు చేయండి.

క్యాం:- హరేరాం!

పా:- ఊ అనండి!

క్యాం:- హరేరాం! హరేరాం! మునీంజీ! దీవాలీ అయిపోయింది కదూ. కొత్త పత్రం వ్రాయించుకొని వాళ్ళయిల్లు యిచ్చేతాంజీ.

పా:- కబురు తెలుసుకొని పిలువంపుతాం లెండి.

క్యాం:- సరే, అట్లానే కానియ్యండి! మీ యిష్టం. ఎట్లాగో ఈ దీవాలీ గడిచింది. మళ్ళీ దీవాలీకి చూతాం ఎట్లా ఉంటుందో! (లేస్తాడు) హరేరాం! హరేరాం!

పా:- చిత్తం (లేస్తాడు).

భారతీయ గానపరివర్తన

(7-వ పేజీ తరువాయి)

1852 ప్రాంతంనాటికి మహారాష్ట్రం మండి భాగ్యాడ నాటకకంపెనీ బాపడ్కంపెనీ మొదలైనవి దేశసంచారంచేసి ఆంధ్రదేశ ముఖ్యపట్టణాలలో ప్రదర్శనాలిచ్చారు. వారి పటవా గానవైఖరుల వనుకరించి, ఆంధ్రులు కూడా నాటకకాలలనుకట్టి నాటకసంఘాలను నెలకొల్పారు. వీటికి మైలవరం, గున్నేశ్వరాయ నాట్య మండలులు వారు ప్రాత్సాహమిచ్చారు. శ్రీ బాపట్ల కాంతయ్యవంటి గానధురంధరులు చక్కనికీర్తనలను భాగాత్రి, కూల్కర్ణుస్, తోడి, భీపలాసీ భిన్నషడ్జాలలో వ్రాసి ప్రజారంజకం చేశారు. నాటకమండి కేటివరకు ప్రజలలో దినాదినాభివృద్ధిగా హిందూస్థానీ గానవ్యామోహం ప్రబలమైంది. అస్మదాదులవంటి కళాపిపాసులు చిలుకూరి, భీమశంకరం మున్నగువారు పుణాకుపోయి గాయకులను ఆశ్రయించి-శాస్త్రీయగానం అభ్యసించారు.

హిందూస్థానీగానానికి రంజకత్వం భావపోషణ ముఖ్యంగాన త్వరగా రక్తికడతాయి. కర్నాటక శైలి క్లిష్టమగు వారికళ శైలిగాన పెంటపేరక్తి గట్టదు.

వాగ్గేయకారులైన త్యాగరాజ, ముద్దుస్వామి, స్వాతి తిరునాళ్ మహారాజ ప్రభృతులు కూడా కొన్ని హిందూస్థానీ రాగాలను తీసుకొని కీర్తనల్లారు. మనకిలేనే మహారాష్ట్రులుకూడా వారి నాటకాలలో, హంసధ్వని, కీరవాణి, సరస్వతి, ఆనందభైరవి, ముఖారి, రామప్రియ రాగాలలో కృతులనరక్షిస్తే వ్రాసి పెట్టారు. ఈవిధంగా ఆంధ్రులకు-మహారాష్ట్రులకు చిరకాలంనుండి అవినాభావ సంబంధం ఏర్పడుచు వచ్చుచు నేవున్నదివునలోనిమంచిని మనమును గ్రహించుట శ్రేయస్కరమే. గమక ఒకవంక శాస్త్రగానం, మరొకవంక నాటక సంగీతం గూడా-ఈరెండు పద్ధతులకు మైత్రిఘటింపజేసింది. గమక హిందూస్థానీగానం మనకెట్టి కీడు చేయలేదు—.

పశుచికిత్సా విద్య: బాలికల ముందంజ

మదరాసు, అక్టోబరు 16: పశుచికిత్స విద్యను చదవటానికి ఇటీవల ఆడవారు ఎక్కువగా ముందుకు వస్తున్నారని తెలుస్తున్నది. మదరాసు వెటరినరీ కాలేజీలో నాలుగేండ్లక్రితం ప్రప్రథమ ముగా యిద్దరుబాలికలు చేర్చుకోబడ్డారు. అయితే ఇపుడు అన్నిరంగతుల లో కలిసి 8 మంది చదువుతున్నారు. ఈ సంవత్సరం మిస్ కల్యాణిఅను నామె పశువైద్యంలో మొదటి పట్టభద్రురాలుగా కాలేజినుండి పాసయినది. పశువైద్యం నిర్వహించడం ఆడపిల్లలకు కొంతకష్టమని తోచినను ఆకర్షణీయమయిన పనిగానే ఉన్నట్లు మిస్ కల్యాణి చెప్పింది. ఆడపిల్లలు యీ చదువు అభ్యసించుటకు అనేకులు ప్రతిసంవత్సరం దరఖాస్తులు పెట్టున్నారని కాలేజి అధికారులు ప్రస్తుతానికి ప్రతియేడూ ముగ్గురు ఆడపిల్లలనే చేర్చుకొంటున్నారని ప్రిన్సిపాలు గారు తెలివారు.

పంచాంగములు

శ్రీ రావినూతల ఆంజనేయులు

అక్టోబరు 19-వ తేదీ మొదలు అక్టోబరు 25 వ తేదీ-వరకు

గ్రహస్థితి

రవి-బుధులు (తులు). కుజుడు (ధనుస్సు). గురువు (మేషం). శుక్రుడు (వృశ్చికం). శని (కన్య). రాహువు (మకరం). చంద్రుడు (తుల, వృశ్చిక, ధనుర్రాశుల్లో).

రాశ్యంతర గ్రహయోగములు

19 గురు హెర్షల్ (త్రిశతాబ్దకం) 23 బుధ గురు (సమసప్తకం). 24 బుధ రాహు (కేంద్రం). 25 హెర్షల్ (వక్రం).

మార్కెటు మార్పులు

ఈ వారంలో తేజీదీపములకన్న మందీ తేపములు ఎక్కువ. వారాంతానికి-వెండి బంగారములూ- అధికేలూ - అమదములూ- ఎక్కువగా తగ్గే సూచనలు కలవు. పాటాలూ - ఇనుములూ యితర మార్కెట్టులను అనుసరించి కొంతకి ఊగుతవి. కాని ఎక్కువగా తగ్గవు.

శుభముహూర్తములు

తే 24వ ది. మధ్యాహ్నం. శుక్రవారం. ఉదయం. 8 గం. 12 ని. లకు మూలా నక్షత్రయుక్త వృశ్చిక లగ్నమున వివాహ ముహూర్తం శుభం.

మీలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వ పాదం)

ఈ వారంలో అనుకూలంగా అగపడే శని దేవుడుకూడా ఇతరుల అడ్డువల్ల కుభ ఫలితం యిచ్చే సూచనలు లేవు. ప్రయాణాదికత్యకత ఎక్కువగా యుంటుంది. అనేక ఆటంకముల తర్వాత శుభ పుణ్య కార్యాలు నిర్వహించుకోవలసి వస్తాయి. కుటుంబంలో శుభ సంతోష రూపంలో ఖర్చులు పెరుగుతవి. ఆరోగ్యం తృప్తికరంగా యుండెడు. ఉద్యోగ వాతావరణంలో విసుగు కలుగుతుంది. ఆస్తి మార్పులూ-పెట్టుబడులూ ఆపండి.

వృషభం (కృత్తిక,2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో గ్రహాధి దేవతి ఆరవరాశి సంచారం గత రెండు మాసాలుగా భాధించుచూ యుండిన తొందరలను తగ్గించకలదు. ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది. విశ్రాంతిపొంద కలుగుతాయి. మీ ఆలోచనలను ఎంత తగ్గించుకుంటే అంత లాభం కలుగుతుంది. అలాగే యితరుల పరిచయాన్నీ - మైత్రిని వదలు కొనడంవల్ల మేలు కలుగుతుంది. భారీ వ్యాపారాలకూ, పెట్టుబడులకూ యింకా అవకాశం రాలేదు. 19-20 ల్లో బంధు మిత్రులతో కలుపాగా గడుస్తుంది. 24-25 ఆరోగ్య భంగం, ఆకస్మికం.

మిథునం (మృగశిర 3, 4, పాదాలు ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో గురు బుధులు మాత్రమే మీకు అనుకూలురు. వారాంతపరిస్థితిలో మీ ఆరోగ్యమునకు పరిపడవు. కుటుంబపరిస్థితులు గత మూడువారాల్లో కన్నా మేలుగా యుంటవి. మీ ఉద్యోగవృత్తుల్లో అభివృద్ధికి చేసేప్రయత్నాలు యింకా ఫలోన్ముఖంగా యుండవు. అందువల్ల ఓర్పు వదలవద్దు. సమయంకొరకు వేచియుండండి. పరిష్కారాలూ, స్పెక్యులేషన్ వద్దు. 24, 25 ల్లో ప్రయాణం లాభికరం.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో మీరు అప్పులు అనుకొన్న మిత్రులవల్ల మనస్సుకు విశ్రాంతి తగ్గుతుంది. ఇంటా, బయటా అభిప్రాయ భేదాలు కలుగుతవి. ప్రయాణం జరిగితే లాభదాయనలు తక్కువ. ఆరోగ్యం నిలకడగా యుంటుంది. పెట్టుబడులూ, స్పెక్యులేషన్ లాభకరం. చరాస్థి మార్పులు అనుకూలంగా జరుపకలుగుతాయి. వారాంతంలో, పెట్టుబడులూ, పరిష్కారాలూ జరుపండి.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో శుభ గ్రహబలం (రవి, బుధ, గురు, శుక్రులు) మీకు అనుకూలంగా యుండి, క్రమేణా అభివృద్ధికరమైన ఆలోచనలు కలుగుతవి. త్వరపడివందువల్ల ఎంత ఉపద్రవమో మీకు బాగా అనుభవం. ఆరోగ్యం తృప్తికరంగా యుండెడు. ఆయినా ఉద్యోగవృత్తులకు ఆటంకాలు కలగవు. స్పెక్యులేషన్, పేకాటలో స్వల్ప లాభికరం. ప్రయాణం, పరిష్కారాలు 19, 20 ల్లో జరుపండి.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో ముఖ్య గ్రహబలం మీకు లేదనియే చెప్పవచ్చు. ఆరోగ్యం పలుమారు చెడుతూ యుంటుంది. పరిస్థితులు కూడా అనుకున్న విధంగా జరుగవు. కాని మీ హృదయం మంచిది కావడంవల్ల (పొరపాట్లు కలిగినా) ఉద్యోగ వృత్తులకు భంగం కలుగకుండా ముందుకు పోగలుగుతారు. ప్రయాణాలను తగ్గించుకొనండి. ఆహార విహారాల్లో నియమం అవసరం. వీలైనంతవరకు ఖర్చులు తగ్గించుకోవండి

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో కుజ, గురు, శుక్రులు, మీకు అనుకూలురు. అయినా యితర గ్రహాటంకములవల్ల శుభ ఫలితం తగ్గుతుంది. మీ ఆంతస్తుకు తక్కువవారితో కలహాలు కలుగుతవి. శుభ పుణ్యకార్యాలు జరుపకలుగుతారు విందు వినోదాలకూ, విలాసాలకు ఖర్చులు చేస్తారు. ఆరోగ్యం ఒక రోజున్నట్లు మరొక రోజుండదు. స్పెక్యులేషన్, లాభనష్టములు సమంగా యుంటవి. ప్రయాణానికి పెట్టుబడులకూ 24, 25. అనుకూలం

వృశ్చికం (విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో శని శుక్రులు మీకు అనుకూలురు. మీ ప్రయత్నాలు ముందుకు మూరెడూ వెనుకకు బారెడుగా యుంటవి. మలేరియా మొదలైన జ్వర బాధలు కుటుంబంలో కలుగుతవి. అవసరమైన ప్రయాణాలు జరుపుతారు. ఆర్థిక తొందరలు పెరుగుతవి. మిత్రులు కొంతవరకు ఆదుకుంటారు. పెట్టుబడులూ స్పెక్యులేషన్ ఆపండి. వస్తువులూ వస్త్రాలూ కొంటారు.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, 1 వ పాదం)

ఈ వారంలో రవి - బుధ - గురు శుక్రులు అనుకూలురు. గాయములవల్ల కానీ విషపురుగుల వల్ల కానీ భాధ కలుగవచ్చు. గమనించియుండడం అవసరం. ప్రయాణాలు వీలైనంతవరకు తగ్గించుకోవండి. కుటుంబం సంఘసంబంధంలో సంతోషకరమైన పరిస్థితులు కలుగుతవి. అప్పులూ బంధువులూ వస్తారు. శుభ సంప్రదింపులు కలుగుతవి. ధనవంతుల మైత్రి కలుగుతుంది ఆస్తి మార్పులకూ పరిష్కారాలకూ 19, 20 అనుకూలం.

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2,)

ఈ వారంలో రవి- బుధ- శుక్రులు అనుకూలురు. పరిస్థితులు గత వారములకన్నా అనుకూలంగా యుంటవి. శుభ పుణ్యకార్యాలకు విలాస విహారాలకు ఎక్కువ ఖర్చులు చేస్తారు. వ్యాపార స్పెక్యులేషన్లలో మంచి అనుకూల పరిస్థితులు ఏర్పడతవి. సంఘంలో మీ గౌరవప్రతిష్ఠలు నిలుపుకుంటారు. చరాస్థిమార్పులు అనుకూలంగా జరుగుతవి. ప్రయాణం పెట్టుబడులూ 21, 22 ల్లో జరుపండి.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో గ్రహస్థితి మీకు అంత అనుకూలంగా లేదు. వ్యాపార వృత్తుల్లో ఆశను ఎంత తగ్గించుకుంటే అంతమంచిది. పలుమారు విపరీతమైన ఆలోచనలు మనస్సులో రేగుతవి. సత్సాంగత్యం పురాణ గ్రంథ పఠనం కొంత మేలు కలిగిస్తుంది. మనస్సు విశ్రాంతి లేకుండా కదులుతూ యుండడంవల్ల రక్తపుపోటు మొదలైనవి పలుమారు కలుగుతవి. స్పెక్యులేషన్ పేకాటలూ వదలండి. ప్రయాణం 21, 22 ల్లో లాభికరం.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో కుజ, గురు, శుక్ర బుధులు మీకు కొంత అనుకూలురు ఫలితం మిశ్రమయోగాలతో కూడియుంటుంది. ఓపిక పుణ్యకార్యాలు జరుపకలుగుతారు. విద్యార్థులకు చదువుపందు శ్రద్ధ పెరుగుతుంది. లాభంలేని ప్రయాణాలు చేస్తారు. కుటుంబంలో సంయుక్తకరమైనపరిస్థితులు తగ్గుతవి. భార్య ఆరోగ్యం బాగాయుండదు. ఆర్థికంగా యితరులకు చెప్పుకొనలేని తొందరలు కలుగుతవి. ప్రశాంతంగా ఆలోచించండి ఏదిమేలో, కీడో గ్రహించకలుగుతారు. ఆస్తి-గ్యులు వద్దు వారాంతంలో శ్రమతో కూడిన ప్రయాణం.

సజ్జనగూళ్ళు

చందూరభస

వేమరాజు నరసింహారావు

[ఉదయం]

అమ్మ: ఒరేచందూ-నువ్వివాళ స్నానం చెయ్యవా ఏమిరా? బడికి వేళ అయిపోవటం లే?

చందు: అయితే, అమ్మా మరి ఏ సబ్బుతోనే ఒళ్ళు తోముకోవడం?

అమ్మ: నాన్నగారి" లైఫ్‌బాయ్" తీసుకో.

చందు: అది "కుక్కసబ్బు" లే అమ్మా!

అమ్మ: నా "హమామ్" ఉంది గదా!

చందు: అబ్బ, నీకేం తెలీదే అమ్మా! ఆటలాడితే నే గాని హమామ్ సబ్బుతో స్నానం చెయ్యకూడదు.

అమ్మ: అయితే అక్కయ్య "లక్స్" తీసుకోరా!

చందు. కాని అమ్మా- "లక్స్" సినిమాతారల చర్మ సౌందర్యాన్ని అంతగా కాపాడుతున్నా అక్కయ్య యింకా నల్లగానే వుందికేమే?

అక్క: ఒరే, చందూనన్నేమన్నా అన్నావా, నీపుమోత మోగిపోతుంది. తెలుసా?

అమ్మ: అబ్బ, వాడితో నీకెందుకు లేవే! నీ ముస్తాబు నువ్వు కానిచ్చుకో. అయితే ఆ బట్టల సబ్బుతో ఏడవరా చెధవా!

చందు:- ఏ సబ్బూ వాడను. శుద్ధమయిన శీకాయిపొడినే వాడుకుంటాను. తెలబోవున్న వేడిని కూడా తీసేస్తుంది.

అక్క:- అందులో కొంచెం పసుపుకూడా కలపవే అమ్మా. పాపం, బిడ్డ తెలంతి పోసుపుకుంటాడు.

చందు:- అహొయ్- మెచ్చనే - అక్కయ్య వాళ్ళ కాలేజీలో నే-ఒకమ్మాయి నాన్నగారిలాగ అందక్కా మీపాలు పెంచుతోంది! నాన్నగారి పడుగులే పసుపు వాడకపోతే అట్లానే మీసాలు పెరుగుతాయన్నారు నిజమేనే?

అక్క:- ఛీ-చెధవా-నోర్మయ్.

చందు:- ఎందుకమ్మా. అంతిలాగ ఆపిల్ల మీపాలు పెంచుకోవడం? ఇదుగో, అమ్మాయ్. నీకాయిలో పసుపు కలిపితే మాత్రం నేను ఒప్పేది లేదు. మామయ్యలాగ తుట్టె మీసాలు పెంచాల్సిందే నేను.

అక్క:- పోరా, మగాడా!

చందు:- అవును, మగాణే!

అమ్మ:- ఏడిసినట్లే వుందిగాని, స్నానం చేసిరా! టైమయిపోయింది.

చందు:- (కేక) తువ్వాలోయి!.

అమ్మ:- అదుగో ఆ తెలు మీద. ఊరికే గాలు కేకలు పెయ్యక, త్వరగా తెమల్చుకుని రా!

(భోజనాల దగ్గిర)

చందు: అమ్మా, యీచారు బాగా లేదు, ఇందులో ఇంగువ వెయ్యలేదా?

అమ్మ: చాల్లో యింగువ దినికిరా, పక్షీ! రోజు రోజుకు మరీ ఆడంగి వయిపోతున్నావు!

చందు: అయితే ఎల్. జి. యింగువతో చేసిన మూగాయి కావాలి!

అమ్మ: ఓరి నీమూగాయ-ఎంత తింటావురా ఈపాడు మూగాయ?

నాన్న: పోనీ, కాస్త వెయ్యరాదుకేం.

చందూ: చూశావా నాన్న యేవన్నాడో!

అమ్మ: అబ్బ, వీడినోరు కెట్టెయ్యలేకపోతున్నాముండీ? పాడుగోల.

చందు: అయితే నాన్నా, ఇక్కడ యింత ఉక్కగా వుందిగదా - ఒక "ఇండియా-భారత్" తెప్పించరాదూ?

అమ్మ: వంటింట్లో పంకా ఏమిటిరా పంకా?

నాన్న: నువ్వు నోర్ముయ్యకుని అన్నం తింటావురా, తిన్నమంటావురా?

అక్క: అన్నట్లు నాన్నా, నిన్న చందూ, ఏంచేశాడనుకున్నారు? పెద్ద లారీ క్రింద పడబోయాడు నాన్నా.

నాన్న: ఏరా?

చందు: కాదునాన్నా, ఒకమ్మాయి రోడ్డు మధ్య ఆడుకుంటో లారీక్రింద పడబోతే, అతనిని లాగేశాను నాన్నా!

అక్క: కాస్తవుంటే, లారీక్రింద పడి, పెయ్యోకాలో విరగ్గొట్టుకునేవాడే!.

చందు: రోడ్డుమధ్యలో ఆడికూడ నీకెందుకురా అని ఎన్నిసార్లుచెప్పినా దని ఎంతచెప్పినా వాళ్ళు వినలేదు నాన్నా! లారీ మామయ్య కూడా నన్నెంతో మెచ్చుకున్నాడు.

నాన్న: బతికి బట్టకట్టి తయారయ్యావుగాని, ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకొని తిరుగు.

చందు: నాన్నా, నాకొక చాకు తెచ్చిపెట్టు. పెన్సిలు చెక్కుకోవాలి.

నాన్న: 'బ్లేడు'తో చెక్కుకోరా!

చందు: అయితే ఒక "డెట్టాల్" సీసా తీసుకురా.

నాన్న: "డెట్టాల్" దేనికిరా?

చందు: పొరపాటున వేలు తెగితే "సెప్టిక్" కాకుండా వుండడానికి "డెట్టాల్"తో కడుక్కోవచ్చని మాస్టారు చెప్పారు నాన్నా.

అమ్మ: అబ్బ వీడివాగుడికి, అంతూ పంతూ లేదుకదండీ? తలకాయ నొప్పిన్నది.

చందు: అమ్మా-తలకాయ నొప్పికి "అస్పిరిన్" ఫరవాలేదుగాని, "పారిడాక్" వాడితే నిమిషములో నొప్పి పోవును.

నాన్న: నువు గప్‌చిప్‌గా అన్నం తింటావా, లేదురా?.

చందు: వాడయి పోయిందిగా-మీ అందరిమీద సొద్దు.

(సాయంత్రం 5 గంటలకు)

చందూ: ((ప వేశిస్తే) అమ్మా, అమ్మ, అక్కయ్య వచ్చిందా?,

అమ్మ: అదుగోనమ్మా, అబ్బాయి వచ్చాడు. యిక అందరూ వచ్చేవేళ యింది.

పొరుగావిడ: వస్తానమ్మా కిరు తీరుబడి చేసుకుని, మీరే ఆలాగరండి. (వెళ్తుంది)

చందు: అమ్మా, ఆమెనట్లా ఊరికే పంపకపోతే ఏదన్నా పెట్టకపోయినావా?

అమ్మ: మీకు చెప్పుకోలేక చస్తున్నాను. ఈమాయరోజుల్లో, ధరలిట్లా మండుతోంటే యింకవాళ్లకి గూడ ఏట్లా పెట్టను?

చందు: "టీ" చేసి యివ్వకే! చాలా చాకగా అయిపోతుంది. చాల చాలా సులభం గూడాను. ఆఅయ్యగారి భార్య ఎప్పుడూ అలాగే చేస్తుంది.

అమ్మ: నీచదువు బండలయినట్టే వుంది. సరే, ముఖం కడుక్కుని టిఫిన్ కి తయారవు. అదుగో నాన్నగారు, అక్కయ్యా వచ్చారు.

(అందరూ కూర్చుని టిఫిన్ తింటుండగా)

అక్క: నాన్నా, మరి చీరలు కొందాము, బజారుపోదామంటివే.

అమ్మ: ఏమండోయి, నాకూడా రెండు సూటుచీరలు రోజు "షాడ్‌కానికి తెండి. పిల్లుకివద్దు.

చందు: మీకెప్పుడూ పిల్లుచీరలే "ఆ" "ఖటావ్" వాయిలు కొనండ్రా అంటే వినరు. ఆ అమ్మాయి "ఖటావ్" చీరలు కట్టుకుని ఎంతో మర్చటగా వుంటుంది. అయినా బొమ్మచిత్రంగూడ టానికి వేళ అయిందట నాన్నా— పెద్దగా బోర్డుక్రాసి, స్కూలుకి కెదురుగా పెట్టారు.

అమ్మ: ఆదివారం ఆగకూడదూ పోదాంలేరా, సినిమాకి.

చందు: అయితే నాన్నా, నిన్న అక్కన్నేహితురాలు "బ్రాస్ ఇయర్" కొందామంటోంది గదా.

"కంచు, నెయి" ఏం చేసుకుంటారు నాన్నా "ఒంటికి తగిలించుకుంటారా?

అక్క: ఒరేయ్—మా విషయాలు నీకెందుకు అని ఎన్నిసార్లుచెప్పినా మొండిఖండివి మా వెంటనే అరుపోరిస్తావు. చూడునాన్నా. వాడికి దేనికీ అడవాళ్ళ విషయం.

చందు: ఏమన్నా తెలీకపోతేచెప్పకూడదా?

నాన్న: ఒరేయ్ - కోర్కుయ్.

అమ్మ: ఫరవాలేదులేలే— చిన్నపిల్లవాడు.

అక్క: చిన్న పెధవట— చితకబాదిచేవాడు లేక-ఆడంగివెధవలాగు మాటో తిరక్కపోతే, చదువుక